క్లుప్తంగా

సగటు వేతనం రావాలి

అద్దంకి: ఉపాధి కూలీలకు సగటు వేతనం మూడు వందల రూపాయలు వచ్చేలా సిబ్బంది వారికి అవగాహన కల్పించాలని డ్వామా పీడీ విజయలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశం భవనంలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ ఉపాధి హామీ సిబ్బంది సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఏపీవోలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

చీరాల టౌన్: సీజనల్ వ్యాధులకు గురికాకుండా ప్రత్యేక పారిశుధ్య పనులు చేస్తున్నామని, వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈపూరుపాలెం పంచాయతీ సెక్రటరీ సంజీవ్ సూచించారు. శుక్రవారం గాం. దీపార్కు సెంటర్, సావరపాలెం, 40 ఇండ్ల కాలనీ, పద్మనాభునిపేట, సీతారాంపేట, ఇందిరానగర్‌కాలనీ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది, కార్మికులున్నారు.

లక్ష్యాలు అధిగమించండి



మాట్లాడుతున్న ఏపీఎం కోటేశ్వరరావు

అద్దంకి: రానున్న ఐదు సంవత్సరాల్లో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని ఏపీవో, మాస్టర్ ట్రైనర్ కోటేశ్వరరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విజన్ బిల్డింగ్ మొదటి రోజు సమావేశంలో మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరించారు. ఉపాధి హామీ సిబ్బంది, సీసీలు, మండల సమాఖ్య అకౌంటెంట్‌లు పాల్గొన్నారు.

పకడ్బందీగా పరీక్షలు నిర్వహించండి

బల్లికురవ: ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాల సూపరింటెండెంట్ పి. రవీంద్ర బాబు కోరారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు శుక్రవారం స్థానిక కళాశాలలో ఇన్విజిలేటర్‌లతో సమావేశం నిర్వహించారు. 9 గంటలకు ఒక్కనిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించేది లేదన్నారు.

ఐక్యమత్యంగా ఉంటే సమస్యల పరిష్కారం

చినగంజాం: దర్జీలంతా పార్టీలకతీతంగా ఐకమత్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకుందామని మండల దర్జీల అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ బాజీ అన్నారు. శుక్రవారం చినగంజాంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో దర్జీలు జెండా ఆవిష్కరించారు. ముత్యాలరెడ్డి, నాగార్జున రెడ్డి, షేక్ ఇసూబ్, షేక్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో టైలర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పఠాన్ ఖాదరవల్లి, మహిళా అధ్యక్షురాలు బాల నాగేశ్వరి ఆధ్వర్యంలో స్థానిక గన్నవరం సెంటర్లో జెండా ఆవిష్కరణ చేశారు. కుట్టుమిషన్ కనిపెట్టిన విలియం హోవే, టైలర్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎం స్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. హుస్సేన్, షేక్ భాషా, ఖాజావలి పాల్గొన్నారు.

న్యాయవాదులు నిరంతర విద్యార్థులు

చీరాల రూరల్: జూనియర్ న్యాయవాదులు నిరంతరం న్యాయశాస్త్రాలను అభ్యసిస్తూ నిత్య విద్యార్థులుగా మనగలినప్పుడే మంచి న్యాయవాదులుగా అభివృద్ధి చెందుతారని సీనియర్ న్యాయవాది ఎంవీ చలపతిరావు అన్నారు. శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గౌరవ రమేష్ బాబు అధ్యక్షతన చట్టాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. అవగాహన సదస్సులో అధ్యక్ష, ఉపాధ్యక్షులు గౌరవ రమేష్ బాబు, బోయిన శ్రీనివాసులు, సెక్రటరీ కొటిక ఉదయ భాస్కరరావు పాల్గొన్నారు.

ఎవరిష్టం వారిది!

- అనధికార స్పీడ్ బ్రేకర్లతో ప్రమాదాలు
- ఇళ్ల ముందు ఇష్టారాజ్యంగా ఏర్పాటు
- అదుపుతప్పి గాయాలపాలవుతున్న వాహనదారులు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

వేటపాలెం:

అతివేగంతో వెళ్లే వారికి కళ్లెం వేయాలంటే స్పీడ్ బ్రేకర్లే దిక్కు. అయితే అనవసరంగా.. అనధికారికంగా వేస్తున్న స్పీడ్ బ్రేకర్ల వల్ల ప్రమాదాల సంఖ్య తగ్గక పోగా ఇంకా ఎక్కువవుతున్నాయి. వేటపాలెం మండల పరిధిలో ఈ తరహా యాక్సిడెంట్లు రోజురోజుకూ ఎక్కువవుతుండటం ఆందోళనకు గురి చేస్తోంది. కొంతమంది అనుమతులు తీసుకోకుండా ఇళ్ల ముందు ఇష్టారాజ్యంగా వీటిని ఏర్పాటు చేసుకుంటున్నారు. పలు మార్గాల్లో వచ్చే వాహనాలను దృష్టిలో పెట్టుకుని నిర్దేశిత పరిమాణంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకుండా ఎత్తు పెంచడంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. రాత్రి సమయాల్లో అవి కనిపించకపోతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

వాహనాలకు రిపేర్లు

ఎత్తుగా వేసిన స్పీడ్ బ్రేకర్ల వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలపై వస్తున్నప్పుడు అవి ఎక్కడ ఉన్నాయో తెలియక పోవడంతో ఒక్క సారిగా అక్కడికి వచ్చే సరికి సడన్ బ్రేక్‌వేయడయో లేక ఎత్తుగా ఉండే వాటిని ఢీ కొట్టడటమో జరుగుతోందని వాపోతున్నారు.



వేటపాలెంలో అనధికారికంగా వేసిన స్పీడ్ బ్రేకర్



పడిపోయిన బైక్

నిబంధనలు ఇలా..

స్పీడ్ బ్రేకర్లు అనేవి స్కూల్ జోన్ ప్రాంతాలు, రెండు లేదా నాలుగు లైన్ల రోడ్డు జంక్షన్ పాయింట్ల వద్ద, దేవాలయాలు, పాదచారులు రోడ్డు దాటేందుకు నిర్దేశించిన ప్రాంతాలకు సమీపంలో ఏర్పాటు చేస్తారు. అది కూడా పోలీసులు, పంచాయతీ అధికారుల సమన్వయంతో ఏయే ప్రాంతాల్లో ఎంత పరిమాణంలో నిర్మించాలో నిర్ణయిస్తారు. వాటిపై తెలుపు, నలుపు రంగులు వేయంతో పాటు రేడియం స్టిక్కర్లు కూడా అంటించాలి. అందువల్ల అవి ప్రమాదాల నియంత్రణకు దోహద పడతాయి. కానీ మండల పరిధిలో స్పీడ్ బ్రేకర్లు వేసిన చోట తెలుపు, నలుపు రంగుతో పాటు రేడియం స్టిక్కర్లు వేయంలేదు. దీంతో వాహనదారులు గాయాలపాలవుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి: రాఘవరెడ్డి



మండలం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి గల్లీలో ఇంటి ముందు అనధికారంగా స్పీడ్ బ్రేకర్లు వేస్తున్నారు. స్పీడ్ బ్రేకర్లు ఎత్తుగా ఉండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. లైబ్రరీ రోడ్డు, పాకనాటి వీధి, గ్రామ పంచాయతీ రోడ్డు, రోటరీక్లబ్ రోడ్డులో అతికంగా స్పీడ్‌బ్రేకర్లు కనిపిస్తున్నాయి. ఈ స్పీడ్ బ్రేకర్లు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్రవాహనదారులు దృష్టిలో ఉంచుకుని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి.

అనుమతి లేని స్పీడ్ బ్రేకర్లు తొలగించాలి: ప్రసాద్



గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోకుండా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను వెంటనే తొలగించే ఏర్పాటు చేయాలి. అనుమతి తీసుకు ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేసేలా సంబంధిత స్కూల్ యాజమాన్యానికి తెలిపాలి. రంగులు వేయకుండా ఉన్న వాటిని తొలగించాలి.

ఘనంగా జాతీయ సైన్స్ డే



కొడవలివారిపాలెంలో ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



పాఠశాలలో సైన్సు ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

వేటపాలెం: మండలం పరిదిలోని వివిద ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ సైన్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో వేటపాలెం, చిన్నగంజాం, చీరాల, కారంచేడు మండలాలకు చెందిన మ్యాథమెటిక్స్ కాంప్లెక్స్ స్థాయిలో గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. హెచ్ఎం శేఖరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వేటపాలెంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం జానమ్మ పాల్గొన్నారు. కఠారివారిపాలెం పాఠశాలలో జాతీయ సైన్స్ డే గురించి విద్యార్థులకు వివరించారు. చిన్నారులు తయారు చేసిన ప్రయాగాలు అకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు భవనం రాణి, జి. సుబ్బారావు పాల్గొన్నారు.

కొడవలివారిపాలెం(కారంచేడు): సమాజంలో ప్రతి ఒక్కరికీ సైన్స్ విజ్ఞానాన్ని బోధిస్తుందని ప్రధానోపాధ్యాయుడు ఏ. ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ఎం ఆధకవర్యంలో ప్రాజెక్టుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు బహుతులు అదించారు. కొడవలివారిపాలం ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు ఎం. బాబ్జీ, ఎస్. వీరమస్తాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చినగంజాం: పెదగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇన్‌చార్జ్ హెచ్ఎం డి. నారాయణరెడ్డి అధ్యక్షతన సైన్సు ప్రాముఖ్యత తెలియజేశారు. సైన్సు ఉపాధ్యాయులు బి. నాగేశ్వరరావు, డి. ఆశలత, డి. సుబ్బారావు, ఏ .వీరాచారి, కె. నాగరాజు, ఎస్. శ్రీరమణ, ఎస్. రమణమూర్తి, టి. వినయ్ కుమార్, ఎం. రవిచంద్రరామ్, ఏ. సుబ్బరాజు, ఎస్. సుభాని బాష, ఎం. కుమార్ పాల్గొన్నారు.

చీరాల అర్బన్: విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి అనేక సృజనాత్మక కార్యక్రమాలను చేపడుతుందని జిల్లా కో-ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని ఎన్ఆర్‌పీఎం హైస్కూల్‌లో అవగాహన సదస్సును నిర్వహించారు. ఎందరో శాస్త్రవేత్తల కృషి ఫలితంగా ఈరోజు మానవుడు సుఖవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడని, అదే సమయంలో కాలుష్యం బారిన పడకుండా ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేయాలన్నారు. సైన్స్‌ని చెడుకు వాడితే నాశనం తప్పదన్నారు. అనంతరం ఆప్‌కాస్ట్ వారి సహకారంతో క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు.



వేటపాలెంలో రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఇంకొల్లు(చినగంజాం): ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని పాఠశాల హెచ్ఎం పి. పేరిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. భారత హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ రచించిన విశ్వం ఏమిటీ? ఎలా? ఎందుకు? అనే గ్రంథావిష్కరణ నిర్వహించారు. అనంతరం మేడూరి సత్యనారాయణను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. పాఠశాల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. బూదవాడ జెడ్పీ ఉన్నత పాఠశాల బోటనీ ఉపాధ్యాయుడు పి. శ్రీనివాసరావు, విశ్రాంత ఎంఈఓలు గోరంట్ల హరిబాబు, కేజే జయరాజు, నవోదయ విశ్రాంత హిందీ లెక్చరర్ దూళిపాళ్ల శాంతి కుమార్, జిల్లా హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి కాకి రాజశేఖర్, పాఠశాల సైన్సు ఉపాధ్యాయిని భవనం శివ లీల, పూర్వ విద్యార్థి రాయని వీరయ్య పాల్గొన్నారు.



కఠారివారిపాలెంలో రాకెట్ ప్రయోగం ప్రదర్శించిన విద్యార్థులతో ఎంఈఓ సుబ్బయ్య



మేడూరి సత్యనారాయణ రచించిన గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



చీరాల: బహుమతులు అందిస్తున్న దృశ్యం



పందిళ్లపల్లిలో ప్రతిభ పోటీల్లో బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

అంకితభావంతో పనిచేసిన వెంకటేశ్వర్లు

అద్దంకి: వృత్తి పంట్ల అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయుడు అద్దంకి వెంకటేశ్వర్లు అని ఎంఈవో బూదాటి సుధాకర్ అన్నారు. 41 సంవత్సరాల పాటు ఉపాధ్యాయనిగా సేవలు పూర్తి చేసిన వెంకటేశ్వర్లు తన సహోధ్యాయుడని చెప్పారు. మండలంలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్‌గా ఉద్యోగ విరమణపొందిన సందర్భంగా శుక్రవారం దంపతును సన్మానించారు. హెచ్ఎం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అంజమ్మ సేవలు అభినందనీయం

అద్దంకి రూరల్: ఉపాధ్యాయుని కోట అంజమ్మ సేవలు అభినందనీయమని ఎంఈవో2 బీవీ సుధాకరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని ఎంపీపీ పాఠశాలలో హెచ్‌యం పనిచేస్తున్న కోట అంజమ్మ పదవీ విరణ కార్యక్రమం పాఠశాలలో నిర్వహించారు. అనంతరం అంజమ్మ, వీరయ్య దంపతులను సత్కరించారు. సర్వేశ్వరరావ, బాబురావు కరి రామయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రీ సర్వే పరిశీలించిన జేసీ

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని దైవాలరావూరు గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ శుక్రవారం పరిశీలించారు. నాలుగు రోజుల క్రితం నోటీసులు ఇచ్చామని రైతులు తెలిపారు. కొందరు రైతులు తమ గ్రామంలోని గుడి 25 సెంట్ల విస్తీర్ణంలో ఉండగా అది 27 ఎకరాల్లో ఉన్నట్లు ఎండోమెంట్ భూమిగా నమోదైందని తెలిపారు. అలా ఎండోమెంట్ భూములుగా ఉన్నందున రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని జేసీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే సర్వే నెంబరు 30బై1 ఉండగా సర్వే నంబరు 30లో ఉన్న భూమి మొత్తాన్ని బ్లాక్‌లిస్టులో పెట్టినట్లు తెలిపారు. ఈ సమస్యలపై తగు విచారణ జరిపి తనకు నివేదికను అందజేయాలని జేసీ అధికారులను ఆదేశించారు. రీ సర్వే చేసే సమయంలో అధికారులు సరైన కొలతలు తీయాలని భూమి యజమానులకు తమ విస్తీర్ణం ఎంతుందో తెలియపరచాలని సూచించారు. చీరాల ఆర్‌డీఓ తూమాటి చంద్రశేఖర్ నాయుడు, తహసీల్దార్ సుబ్బారెడ్డి, సర్వే డీటీ రవికాంత్, వీఆర్‌ఓలు లక్ష్మీనరసింహ, నారాయణ, మండల సర్వేయర్ మహేష్‌బాబు, సచివాలయం సర్వేయర్లు భానుప్రకాష్, ఇమ్మానియేల్ సచివాలయం సిబ్బంది ఉన్నారు.

యద్దనపూడి: రీసర్వేని పకడ్బందీగా నిర్వహించాలని బాపట్ల ఆర్డీఓ పి. గ్లోరియా అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పూనూరు నిర్వహిస్తున్న రీ సర్వే పరిశీలించారు. ప్రభుత్వ, దేవాదాయశాఖలకు సంబంధించిన భూముల విషయంలో ఆయా శాఖల అధికారులకు సమాచారం అందజేసి నిర్ణీత సమయంలో సర్వేపూర్తి చేయాలన్నారు. డివిజన్ సర్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, తహసీల్దార్ రవికుమార్, మండల రీసర్వే డీటీ విష్ణు, డీటీ మస్తాన్‌రావు, మండల సర్వేయర్ సాంబశివరావు, వీఆర్వో వసంతరావు, విలేజ్ సర్వేయర్లు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

బల్లికురవ: భూములకు సంబంధించిన జరుగుతున్న రీసర్వేను త్వరతిగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ రవినాయక్ కోరారు. శుక్రవారం గుంటుపల్లి రెవెన్యూలో జరుగుతున్న రీ సర్వే పరిశీలించి సర్వే టీమ్‌కు పలు సూచనలు ఇచ్చారు. డీటీ ప్రహర్ష పాల్గొన్నారు.

వరుసగా సెల్ టవర్ పరికరాల చోరీ

ఇంకొల్లు (చినగంజాం): సెల్ టవర్ పరకరాలను వరుసగా దొంగతనాలు చేస్తుండటంతో సిగ్నల్ లేక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఎస్ అండ్‌బీ జిల్లా సెక్యూరిటీ మేనేజర్ అంజయ్య ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని నాగండ్ల, భీమవరం గ్రామాలతో పాటు పంగులూరు మండలంలోని బూదవాడ గ్రామాల్లోని ఎయిటెల్ టవర్ సెల్ టవర్‌లలో దొంగలు పడి లక్షల రూపాయలు విలువ చేసే ఇన్‌వర్టర్ బ్యాటరీలు దొంగిలించడంతో ఆయన పరిశీలించేందుకు వచ్చారు. స్థానికంగా సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడి చోరీకి గురైన వస్తువుల వివరాలను సేకరించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. సెల్ టవర్‌ల పనితీరుపై అవగాహన కలిగిన వ్యక్తులే దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. సెల్‌టవర్‌లలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను సాంకేతిక ఆధారాలతో గుర్తించి పోలీస్‌లు అరెస్ట్ చేస్తూనే ఉన్నారన్నారు. అయినప్పటికీ మార్పులు రావడం లేదని తెలిపారు. దొంగతనాలు జరగకుండా అడ్డుకునేందుకు ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.

రికార్డు అసిస్టెంట్ నియామకం ఆపాలి

కారంచేడు: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని కొలువైన మాధవస్వామి గుడిలో రికార్డు అసిస్టెంట్ నియామకం అభ్యంతరకరమని గ్రామస్తులు శుక్రవారం రాత్రి ధర్నా చేపట్టారు. గ్రామంలోని మాధవస్వామి ఆలయం గర్భగుడి ఎప్పటి నుంచో కొద్దిపాటి వర్షానికి కూడా కారుతోందని, ఆదే ప్రాంగణంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడి మండపం కూడా పెచ్చులూడి పడిపోతోందని తెలిపారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో కూడా తెలియడం లేదని వాపోయారు. మరమ్మతులకు నిధులు లేవని చెబుతున్న అధికారులకు ఇప్పుడు ఇక్కడ రికార్డు అసిస్టెంట్‌ని నియమించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఆలయ మరమ్మతులు చేయాలని, రికార్డు అసిస్టెంట్ పోస్టును వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పట్టపగలే చోరీ

- బీరువా ధ్వంసం చేసి 1,30,000 అపహరణ

మార్టూరు: వరుస దొంగతనాలతో మండల ప్రజలు బెంబేలెత్తి పోతుండగా శుక్రవారం పట్టపగలే రాజు గారి పాలెం గ్రామం లో మరో చోరీ జరిగింది. బాధిత కుటుంబం వివరాలు ఇలా ఉన్నాయి. రాజుగారి పాలెం గ్రామానికి చెందిన ఉప్పలపాటి శంక ర్ రాజు మార్టూరులో ఇంటర్నెట్ సెంటర్ నిర్వహిస్తుంటాడు. ఉదయం 11 గంటల ప్రాంతంలో శంకర్ రాజు భార్య అను రేవతి ఇంటికి తాళం వేసి మందుల కోసం బయటకు వెళ్ళింది. తిరిగి 12:30 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చిన అను రేవతి తలుపులు ధ్వంసం చేసి ఉండటాన్ని గమనించి కంగారుతో స్థానికుల సాయంతో భర్తకు పోలీసులకు సమాచారం అందించింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి చూడగా ఇంటి తలుపును గడ్డపారతో పక్కకు తోసి అదే గడ్డపారతో బీరువాను పగలగొట్టి లాఖరుల్లో ఉన్న లక్ష 30 వేల రూపాయల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాపట్ల నుంచి వచ్చిన క్లూస్ టీం సభ్యులు వేలిముద్రలను పరిశీలించారు. శంకర్రాజు ఫిర్యాదు తో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

చీరాల: చీరాల రైల్వేస్టేషన్ ఎదురుగా గల లాడ్జి సమీపంలో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభించింది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఒన్‌టౌన్ సీఐ ఎం.శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. మృతుడు చీరాల నవాబ్‌పేటకు చెందిన రవికుమార్‌గా గుర్తించారు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

అద్దంకి రూరల్: మండలంలోని చినకొత్త పల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దాసరి మురళీ కృష్ణను అద్దంకి ఎక్సైజ్ సీఐ భవాని శుక్రవారం అరెస్ట్ చేశారు. 5 బీరు సీసాలు, 6 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

అద్దంకి రూరల్: అద్దంకి పరిసర ప్రాంతాల్లో మద్యం తాగి ద్విచక్రవాహనం నడుపుతున్న నిందితుడుపై గురువారం కేసు నమోదు చేశారు. శుక్రవారం ఎస్సై ఖాదర్‌బాషా అద్దంకి కోర్టులో హాజరుపరిచారు. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. సింగయ్య 4 రోజులు శిక్ష, రూ. 3 వేల జరిమాన విధించినట్లు ఎస్సై తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

వేటపాలెం: నిత్యావసర సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆర్‌డీఓ తూమాటి చంద్రశేఖర్ నాయుడు హెచ్చరించారు. శుక్రవారం దేశాయిపేట పంచాయతీ నీలకఠాపురంలోగల సివిల్ సప్లయిస్ గోడౌన్ పరిశీలించారు. నిల్వ ఉన్న సరుకు, రికార్డుల్లో సరుకు పరిశీలించారు. ఒకటో తేదీ నుంచి ప్రతి కార్డు దారుడికి నిత్యావసర సరుకులు అందేలా చూడాలని ఆదేశించారు. తహసీల్దార్ పార్వతి పాల్గొన్నారు.

నీటితీరువా వసూళ్లు వేగవంతం చేయండి

చీరాల టౌన్: గ్రామాల్లో ఉన్న పంట పొలాలకు సంబంధించిన నీటి తీరువా వసూళ్లను నెలాఖరు కల్లా పూర్తి చేయాలని తహసీల్దార్ కుర్రా గోపీకృష్ణ సూచించారు. శుక్రవారం పెండింగ్‌లో ఉన్న అర్జీలపై సమావేశాన్ని నిర్వహించారు. రూ.46 లక్షలు వసూళ్లు లక్ష్యంగా పని చేయాలన్నారు. డీటీ డి.అర్జున్, గ్రామ, పట్టణ వీఆర్వోలు ఉన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

చీరాల డివిజన్ 90101 55593 (చీరాల)

Office mail : sakshiongads@gmail.com

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ Direct B.A, B.Com, B.Sc, B.Tech, M.Sc, M.B.A, M.C.A, M.Tech, M.A, M.Com, Diploma (EEE, ECE, Mech) Exam March. 7386406839

REAL ESTATE

FLAT FOR SALE

■ Flat for Sale Fully Furnished 2 BHK Flat for sale in Nallpadu. for details:Contact 95535 88834

PLOT FOR SALE

■ 100 చ॥గజాలు 1,50,000/- మాత్రమే 10 ఎర్రచందనం మొక్కలతో అద్దంకి దగ్గరలో పూర్తి డవలప్‌మెంట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్ ఇన్‌స్టాల్‌మెంట్ సౌకర్యం కూడా కలదు ✆ 8143599969

SERVICES

DOCUMENT MISSING

■ I, Alla Raghava Rao (Aadhar No.: 856864971886) S/o Venkateswaralu Resident of Dr. No.: 6-7-22, 7/2 Arundelpet, Surya Residency, Guntur - 522002. I was lost my orginal sale deed documents D.C.No: 6233/2006 registered at Guduvancheri SRO, Chennai. While I was travelling from Arundelpet to Collectorate by bus at Guntur on 15-02-2025. If any found pls. Cont.: 9441200297

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). 94757 50267

WANTED

■ గుంటూరు ఆటోనగర్ పెట్రోలు బంకు నందు పని చేయుటకు మేనేజర్లు, పంప్‌బాయ్స్ & పంప్ గర్ల్స్ కావలెను. పార్ట్ టైం/ఫుల్‌టైం. నైట్ డ్యూటీ కలదు. సంప్ర॥ మంచి జీతం. 7799888888, 8074546902

■ Wanted B.Pharmacy or D.Pharmacy Candidates to work in a Pharmacy in Guntur City. PC1 Certificate Registration is mandatory. Cont: 6300975241

■ గుంటూరులోని కన్స్ట్రక్షన్ కంపెనీ వారికి కన్స్ట్రక్షన్ ఫీల్డ్‌లో మంచి అనుభవం ఉన్న సివిల్ ఇంజనీర్స్, సైట్ సూపర్‌వైజర్స్, వాచ్‌మెన్ వెంటనే కావలెను. అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9701688312

■ గుంటూరు RTC బస్టాండ్ దగ్గర ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు గర్ల్స్ మరియు బాయ్స్ కావలెను. వయస్సు: 30సం॥లోపు వారు. మంచిజీతం✆ 7396717777

■ Wanted Accountants to work in reputed organisation having experience in Tally, GST. Contact ✆ 8978021054

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతారీజన్సీ నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ ఆల్ రౌండర్స్ వెజ్ & నాన్‌వెజ్ కిచెన్ సూపర్‌వైజర్స్, స్టోర్ కీపర్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, రెస్టారెంట్ కెప్టెన్స్ & వెయిటర్స్, మెయింటె నెన్స్, వాష్ పాంట్రీ మరియు కిచెన్ అసిస్టెంట్స్ వెంటనే కావలెను. అనుభవమును ఆకర్షణీయమైన బట్టి జీతం ఇవ్వబడును. సంప్ర: 4/1, అరండల్‌పేట, గుంటూరు. 99490 77525

■ గర్ల్స్ హాస్టల్‌లో పనిచేయుటకు ఫిమేల్ హాస్టల్ ఇన్‌చార్జిలు మరియు లేడీ వార్డెన్స్ కావలెను. అర్హత:ఇంటర్ / డిగ్రీ చదివి ఉండవలెను. జీతం:12-14 వేలు వరకు ఇవ్వబడును. వయస్సు: 21-45సం॥ల పైన ఉండవలెను. భోజనం మరియు వసతి కల్పించబడును. పనిచేయు స్థలం: గుంటూరు మాస్టర్ మైండ్స్ సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్ : 9100024059

■ స్టోర్ కీపర్స్ కావలెను. అర్హతలు: ఒకటి లేదా రెండు సంవత్సరాలు మెస్‌లో కానీ ఇతర ఏదైనా స్టోర్స్‌లో పనిచేసిన అనుభవం కలిగి ఉండాలి. వయస్సు: 25 సంవత్సరాల నుండి 35 సంవత్స రాల వరకు విద్యార్హత: B.Com. జీతము: 18 వేలు, జీతంతోపాటు ఉచిత వసతి మరియు భోజనం సౌకర్యం కలదు. పని చేయుస్థలం గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8978480429

■ అల్ట్రాటెక్ సిస్టమ్స్‌లో పనిచేయుటకు లేత్ మిషన్ టర్నర్స్, ఫిట్టర్స్, వెల్డర్స్, టెక్నికల్ సూపర్‌వైజర్స్, డ్రాఫ్ట్‌మెన్స్, మెకానికల్ ఇంజనీర్స్ కావలెను. సంప్ర॥ 9842117517

■ చీరాలలోని చీరాల నర్సింగ్ కాలేజి హాస్టల్ నందు పనిచేయుటకు వార్డెన్ (మహిళ) కావలెను. ఆసక్తిగల వారు సం॥ ✆ 82474 63509, 98481 86363

■ ప్రముఖ యూనివర్సిటీ నందు B.Tech అడ్మిషన్స్ చేయుటకు Lady Tele Callers / Admission Counsellores కావలెను. Qlf:B.Tech/MBA/ Degree. Sal : 15k to 20k + High Incentive. Contact:98856 88885,99499 95499.

■ త్రినేత్ర హోంకేర్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ:18K., Ph : 8520980099, 8520874499

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్స్) ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 7075167663 7075167541

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.